

# పట్నమెచ్చిన పల్లె

భూపాల్ · లేఖా నవలిక

6.12.80.

శనివారం

హైద్రాబాద్

ప్రియమైన వసంతా!

మవ్వెంత అర్జంటుగ రాయిమన్నవో అంతలేటైంది. కారణం నేను నీ ఉత్తరమొచ్చేటప్పటికి ఈడలేను. పెండ్లికి పొయ్యొచ్చిన పెద్దమ్మ అడ నాకోసం మంచి 'పాలకల్ల' బర్రెను నూపొచ్చింది. నా దెగ్గర ఇన్ని పైసలున్నయని ఆమెకు తెలుసు. అందుకే నేనో ఒక బర్రెను గొనుకొని సొంతంగ పాలు పోసుకొమ్మంటుంది. సూడూ ఆమె మనసు ఎంత మంచిదో. నాకు ఎక్కడలేని సంతోషమనిపిచ్చింది. ఇది మనకే మంచిదని 'భోనగిరి' కి పొయ్యి నది హేను మార్లిచ్చి బర్రెను కొట్కొచ్చిన. అన్నిటిలెక్క ఇదీ ఈ ఇంట్లోనే వుంటది. దీని పాలు మనం అమ్ముకోవాలె. తీస్కోవాలె. రొండు రోజు లైంది నేనీడికొచ్చి. నీ ఉత్తరం నదివి సంగతులన్ని పెద్దమ్మకు జెప్పిన. మొన్న నిన్న 'ఎర్రగడ్డ' దిక్కు పొయ్యి అన్నీ అర్సుకున్న. కిరాయి ఇంటికి కూడ మంచి గడ్డి పొలాల అంచుకు తావు జూసొచ్చిన. మీరు వెంటనే బైలెల్లిరాండ్రి. ఏ ఫికర్ లేదు. తమ్ముణ్ని గూడ దీస్కోనిరా!

ఇంక వివరంగ జెప్పాల్నంటె. ఎర్రగడ్డ టి.బి. దవఖాన సంజీవరెడ్డినగర్ దాటినంక వుంటది. సంజీవరెడ్డినగర్ అనే దానికి ఆనుకొని బల్కం పేట వుంది. బల్కంపేటల ఈ పెద్దమ్మకు తెలిసిన 'ముత్రాశోల్లు' వుంటున్నరు. అల్ల ఇల్లు ఊరి చివర కున్నట్టుంది. అందుకే పక్కకు గడ్డిపొలాలున్నయి. జెర్రంత దూరంల కాల్వ పారుతుంది. ఆ నీళ్ళు మనకు నయించవనుకో. ఎందుకంటే మందుల కంపె. న్ల నీళ్లన్ని దాంట్లకెళ్లి పారుతున్నయ్. ఆ నీళ్లు ముట్టుకుంటే రోగాలొస్తయెమో ఏమో నూస్తందుకే భయంగున్నయ్. పోనీ కాల్వ సంగతి. గడ్డిపొలాల నానుకొని అల్ల ఇల్లుందన్నగదా! అల్ల ఇంటిముం గట జాగా వుంది. పక్కకే కిరాయికి దొరికేటట్టు ఇండ్లున్నయి. మొదాలు మిరిటొస్తే ఆ ఇంట్ల కిరాయి కుంది. ఎన్కశీరి ఏం జేద్దమో ఆలోచన ద్దాం. ఆ ఇంటికిరాయి కూడ మూటేరనైదు రూపాలంట. మా దిక్కు కిరాయకు అక్కడికి నయమే అనిపిస్తుంది. ఇది దవఖానకు దెగ్గర గన్క మనకు ఒంటకు నాయిన తానుంటందుకు ఏ బాధ వుండదు.

ఇగ ఊరిసంగతా! వసంతా! నా మనసులున్న మాట జెప్త. మా బావ ఈ నడుమ ఉత్తరం రాశిండు. అది నదివినంక ఇంక అక్క సంసారం కోసం నేను అప్పటిలెక్క పెద్దగ యాష్ట పడనవు సరం లేదనిపిస్తుంది. ఇంక నా కెవ్వరున్నరు? మనసంగతి అందర్కీ తెలుసే! అక్కకూ సంతో షమే. నాకు నువ్వు తప్ప ఇంకేం గావాలే. అందుకే చెప్తున్న బర్రె గొర్రె వుంటే అమ్మేయ్, చింతచెట్టు కాయజూసి ఎవరికన్న గుత్తకిచ్చెయ్, నాయినను, తమ్ముణ్ని తోల్కొనిరా. నొచ్చేటప్పుడు ఒంటకు సరిపొయ్యేసామాన్లు గొనే బట్ట తీస్కరా. ఇక్కడ కొనలేం. పోతే ఇల్లు అమ్మొద్దు. తాళమేసిరా. ఎప్పటికైనా ఆ ఇంట్లనే మనం కాపురం జెయ్యాల. నా అయ్యదెగ్గరికెల్లి అన్యాయంగ గుంజుకున్న భూమిని నేను మల్ల తీస్కుంట. అద్దికి పావుసే రన్నా కొన్నశంగాదు. దొంగసంతకాలు పెట్టిచ్చుకొని అమ్మినట్టు రాసిచ్చుకుండ్రు. అల్లపేర పట్టగూడ కాలే. అదీ గాక ఆ భూమి ఇనాం భూమి. దీని చరిత్ర శానుంది. అది మనకే దక్కేది ఖాయం. ఆ భూమిల్నే నేను అరక పట్టే దున్నేదా ఖాయమే. అందుకే ఇల్లు అమ్మకు. నాల్గు రోజులు ఇక్క డుండి సంతట్లనే ఊరువిడిసి ఒచ్చినోళ్లం గాము. ఎప్పటికైనా మనం మన ఊరు చేరుతం.

వసంతా! ఇట్లా జీవితంల ఎన్ని మలుపులు తిరగాల్నో. ఈ వ్యవస్థలపైన మనిషి బత్కును నిర్ణయం జేస్తుంది. ఇప్పుడు మన భూమి మనం పొందాల్నంటే కోర్టు ఖర్చుల కన్నా పైసలు గావాలే. ఎన్ని ఏండ్లు పైరవీ చెయ్యాల్నో గూడ చెప్పలేం. నాల్గుపైసలు కూడేసుకొని తిరిగి ఎల్లిపోదాం.

వసంతా! నా ఆసలు, కలల జీవనాధారం అంతా నువ్వే. నువ్వే నాకు లేకుంటే జీవితమ్మీద ఆశ చిగురెయ్యనియ్యకుంటే నిజంగా నేను ఎప్పడో ఎవ్వరికీ తెల్వని దూరదేశం ఎల్లి పోవాలనుకున్న. మల్ల ఇటుదిక్కు రావొద్దనుకున్న. అదీ ఆరేండ్ల కింద. తర్వాత కథ నీకు తెల్సు. ఒస్తున్నవ్ గదా ఎనిమిమెల్ల మాటలు మూటగట్టి పెట్టిన. నువ్వురాంగనే అన్నీ మాట్లాడుకుందాం. ఇగ ఈ ఉత్తరం ఈడనే ఆపేద్దామనుకున్నగని ఎవ్వడూ ఈడ కనిపించిన ఏదో ఒక కథచెప్పిన ఈ పెన్ను నన్ను ఇంకా రాయమంటుంది. మనం ఏడ, ఎవ్వరు, ఎట్లున్నా మనసుట్టున్న సమాజాన్ని మరువొద్దు. కండ్ల జూసిన దీనమైన,హీనమైన దారుణమైన జీవి తాల గురించి చెప్పకోకుండుండొద్దు. ఇదీ ఓ ఆడమనిషి కథే.

నిజంగ చెమటంత కారంగ కష్టపడెటోళ్లకు కడుపేనిండదు. కష్టపడి సంపాయించిండ్రంటరు. అల్లకు లక్షలు, కోట్లు ఎట్లొస్తయో. ఐతే యావ ఎవ్వర్ని ముంచిండో, ఏ పేదోళ్ల పార్టి పేరు జెప్పిండో, ఎన్ని అన్యాయాలు జేసిండో ముత్తయ్య పొయ్యి ముత్యాలరావు అని పేరు మార్చుకుండు. ఏటి



కింద పదెకరాలగడ్డి పొలం, ఉన్న బంగ్లగాక వాల్లు బంగ్లాలు గట్టి అన్ని రూములు చేసి కిరాయిల కిచ్చిండు, సగం ఎకరం కుల్లజాగ స్కూలు కని సుట్టు గోడలు గట్టి కిరాయి కిచ్చిండు, పట్నంల రొండు ఇనుపసామాన్ల దుకాణాలు పెట్టిండు. పట్నం నానుకొని ఓ ఇరవైఐదు ఎకరాల భూమి తోటి బాయిగొన్నడు. "అయ్యా ఇదంత ఎట్లొచ్చిం దంటే"? "రజాకర్ల జమాన్ల పోరాటం జేసి సంపాయించిన" అని జెప్తడు. "మరి పోరాటం జేసినోళ్ల కందర్కి ఒచ్చిందా?" అంటే. "అళ్లకు తెలివి లేదు సంపాయించుకోలే"దంటడు. కన వడ్డ ఆడి మనిషికి గాలమెయ్యజూస్తడు, ఎట్లైతేంది ఇద్దర్ని ముగ్గుర్ని ఉంచుకున్నడు. "ఏంధి పాప పని" అంటే "కాదు ఇది మొగతనం" అంటడు. గసొంటి ముత్యాలరావుకు ఒక కొడుకు. అడు పుట్టిన ప్పుడు నీ ఉంచుకున్న ఆమెతోటి సల్లగ కూసుండి పులిజూద మాడుతున్నడట. అందుకే అని పేరు 'పులిరావు' అని పెట్టిండు. అది 'పుల్లారావు' లెక్క మారింది.

అయ్య పెయ్యంత ఎక్కడిదక్కడ జారింది. మునలితనం ముసురుకొచ్చింది. ఇగ కొడుకు రాజ్యం మొదలైంది. పుల్లారావు పూచికపుల్ల కూడ అటున్నదిటు పెట్టడు. తుల్లదనమెత్తు పని జెయ్యడు. పైసలిచ్చి దోస్తుల సంపాయించిండు, సదువక పైసలిచ్చే కాలేజి వరకు సర్టిపికెట్లు సంపా యించిండు, పైసలేనోనికి భోగంది తల్లి పొరన గని వాకు పెండ్లాం ఒరుసనే అని భోగమోల్లతానికి పొయ్యిండు. పైసలిచ్చే ఒక ప్రజల పార్టీల పని జేసిండు, దాంట్ల పైసలిచ్చే సభ్యుల జేపిచ్చిండు గని పైసలు దీస్కొని ఒకపిల్లకు తాడుగట్టి పెండ్లాం లెక్క కొట్కొచ్చిండు.

పుల్లారావు వేటుగ పాటుగ జేస్ని పన్లు గాక మెల్లగో ఆలోచన జేసి స్కూలు పెట్టి అందుట్ల ఆడపిల్లల్నే టీచర్ల లెక్క దీస్కొని దేశసేవ కొంత, దేహసేవ కొంత జేపియ్యాలని దేశసేవ సంగతి తన వంశ చరిత్రల లేదని దేహసేవకు ప్రయత్నం జేసి మొత్తంమీద ఒక ముస్లిం అమ్మాయిని అందు కుండు. ఇంట్ల పెండ్లానికేం తక్కువ చేస్తున్న అంటున్నా ఆ ముస్లిం పిల్ల ముంతాజ్‌ను స్కూటర్ మీద తిప్పి తిప్పి మురిపిచ్చిండు. స్కూలు మూత వడ్డది. ఆమెకు కడుపైంది. ఇగ తనింటికి ఐదు కిలోమీటర్ల దూరంల ఒక కిరాయింట్ల ఆమె నుంచిండు. నెలకింత పారేస్తిండు. బైట చిల్లర మల్లర ఇసొంటి శాతలు జేసినా ముంతాజ్ దెగ్గి రికి అప్పుడప్పుడు పోతోండు. ఆమె పిల్లను గన్నంక అటుదిక్కుడ పోకడనే బందైంది. ఐనా ఎవ్వ నితోనో ఇన్నిపైసలు పంప వట్టిండు. ముంతాజ్ పిల్లపేరు పార్వతని పెట్టింది. పుల్లారావు మతమూ, వంశమూ అనుకుంది.

పుల్లారావు ముంతాజ్ దెగ్గిరికి పొయ్యేది తక్వ కాంగనే అడో ఈడో బలిసినోడో ఒక్కడు రౌడియో ఎవడో కన్నేసిండు. ఇద్దరు ముగ్గురు గూడి బల వంతంగ పాడు జేసిండ్రు. అది చెడిపొయ్యిందని పుల్లారావు అటు జూసుడే బందైంది. ముంతాజ్‌కు పసిపిల్ల తోటి తిండికే తిప్పలై అన్ని ఈన్ని అడిగి తినలేక తల్లిదండ్రుల దెగ్గిరికి పొయ్యింది. హిందూ మతస్తుని తోటి పిల్లను గన్నదాన్ని వాళ్లు ఇంట్లకు రానియ్యలేదు. తమ పేగు తెంచుకుని పుట్టిందని, ఐనా బిచ్చం ఎవరికన్నా ఎయ్యొచ్చునని ఆమె బైట నిలబడితే బిచ్చమేసినట్టే రోజు ఇంత కూడు కుక్క కేసి నట్టు పడేసిండ్రు. అటు పుల్లారావు ఇంటికిపోతే ఇంట్లోళ్లు లేడని చెప్పి కట్టె తీస్కొని ఎంటపడ్డరు. రోడ్లుగాసి ఏడనన్న పుల్లారావు దొరికతే బండబూతులు తిడ్తది. తిట్టంగనే మారో యాభైయో ఇచ్చి ఉర్కి పుచ్చుకుంటడు

ఇగ పిచ్చిదానిలెక్కె పిల్లను సంకనెత్తుకొని రోడ్ల పొంటి తిరగవట్టింది. కడుపుల ఇంకోపిండం పెరుగవట్టింది. తిండి సక్కగ లేక, ఇల్లు ముంగిలిలేక సరిగ్గ బట్టబాత లేక అట్లే ఐదునెల్లకు ఎంతకాలంల పట్టపగలు నడిరోడుమీద కడుపు లున్న పిండం బైట పడ్డది. ఎవరోదయగల్లోళ్లు తీస్కపొయ్యి దావఖాన్లేసిండ్రు. అడికెల్లి తిరిగొచ్చి బొక్కల గూడులెక్క ఆ పిల్లతోటి తిరుగుతది. ఇప్పుడు పుల్లారావు కార్ల కనిపిస్తే పైసలడుగుతది, తల్లి ఇంటికాడ బిచ్చం తింటది. ఒక దిక్కు గుడి, ఒక దిక్కు మసీదు నడుమ ఒక పాడు వడ్డ ఇంటి సూరుకింద కూసుంటది. పగలన్నీ ఎండ తగులుకుంట, వానగొట్టుకుంట, సలివెట్టు కుంట పార్వతిని తన పొత్తికడుపుల దాసుకుంటది. బిచ్చగాల్ల గుడిసెల దెగ్గెర ఎక్కడనో పంటది. ఏ కుంటలనో, చెర్లనో పాటుంగ మాటుంగ పిల్ల బట్టులుతికి, తానం జేపిచ్చుకొని మల్లా ఒచ్చి రోడ్డుమీద అదే జాగల కూసుమదేగతి.

ఇట్ల అరేండ్లు దొల్లిపోయినయ్. ఎప్పటికైనా ఈ పిల్ల తండ్రి పుల్లారావే అంటది. అడిగితే చెప్తది. ఆమె కడుపునిండుండి మాట్లాడితే మంచిదంటడు. ఆకలై కోసం తోటి జూసి మంట లెక్క మాట్లాడితే పిచ్చిదంటరు. మాసిన, చినిగిన బట్టలూ పిచ్చిదాన్ని గుర్తు చేయిస్తయి. సంఘ సేవకులెల్లి 'చెపితే వినవు, ఏదన్నా పనిజేయవు పిచ్చిదానివంటే నేను గాదు మీరు పిచ్చోళ్లు' అంటది. ఆమెకు ఉర్దు ఎంతస్తదో తెలుగు అంతొస్తది.

క్రీస్తు పుట్టి రెండువేలసంవత్సరాలకొచ్చిన అత్యా ధునిక సమాజం ఆ ముంతాజ్‌కి జరిగిన అన్యా యాన్ని అడిగే వాళ్లెవ్వరు? పరిష్కారం ఎవరు చెయ్యాలే? ముంతాజ్ రేపు చస్తే పార్వతి గతేం గావాలే? పార్వతి చేసిన నేరం?

ఈరోజు పేపర్ వార్త!" ఉత్తర ప్రదేశ్‌ల ప్యాసింజర్ రైల్లో ప్రయాణిస్తున్న చంద్రావతి అనే హరిజన స్త్రీని కొంతమంది పోలీస్ కానిస్టేబుల్స్ మానభంగం చేసినట్టు అధికార వర్గాలు తెలిపాయి."

వసంతా! నా అడ్రసు తోట రాండ్రి. అల్పమైతే వెంటే ఉత్త రం రాయి, చెప్తితే మలక్‌పేట్ బస్సు స్టాప్‌కొస్త.

ఉంటా.

వి. చంద్రం.






'మూడే' ఏళ్ళు

కనకమ్మ: ఏమిటే విమలమ్మా నీకు బిడ్డలు పుట్టలేదని ఇంతకాలం దిగులుపడ్డావు. ఇప్పుడు ఏడాదికి ఒక్కరు చొప్పున 3 సంవత్సరాలలో ముగ్గుర్ని కన్నావు కదే.

విమలమ్మ: మా ఆయన్ని 3 సంవత్సరాల క్రితం ఆఫీసులో సస్పెండ్ చేశారు వదినా. ఆయన ఈ మూడేళ్ళు నాగురించే ఆలోచించారు.

—ముద్దా విజయలక్ష్మి

